# దేవులపల్లి కృష్ణశాస్త్రి సాహిత్యంపై రవీంద్రనాథ్ టాగూర్ ప్రభావం

డా॥ ఎం.విజయశ్రీ
అసోసియేట్ ప్రొఫెసర్
తెలుగు డిపార్టుమెంట్
జె.కె.సి.కళాశాల,గుంటూరు.

భారతీయ సాహిత్యాన్ని తమ రచనలతో సుసంపన్నం చేసిన ఆధునిక కవులలో గురుదేవ్ రవీంద్రనాధ్ టాగూర్ ప్రముఖులు. రచయితగా, తత్త్వవేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా, సంగీత వేత్తగా, మానవతామూర్తిగా టాగూర్ చరిత్రలో నిలిచిపోయారు. కవిత్వం, వచనం, గేయం, నవల, నాటకం, కథ మొ॥లగు సమస్త సాహితీ ప్రక్రియలు రవీంద్రుని చేతిలో కొత్త జీవాన్ని పొందాయి. రవీంద్రుని 'గీతాంజలి' నోబెల్ బహుమతిని (1931) సాధించి భారతీయ సాహిత్యానికి అంతర్జాతీయ ఖ్యాతిని సముపార్జించి పెట్టింది. రవీంద్రుడు తన జీవత కాలంలో రచించిన పుస్తకాల సంఖ్య-237.

సంధ్యాసంగీత్ (1882) ప్రభాత్ సంగీత్ (1882) మానసీ (1890) వసుంధర చిత్ర (1896) 'ఊర్వశి' 'కల్పనా', స్మరణ్ (1906) చైతాలీ, ఛబీ, ఓగాన్ మొ॥న కవితలు రవీంద్రునిలోని భావుకతకు, సౌందర్యోపాసనకు, మార్మికతకు, వాత్సల్యపూరిత హృదయానికి నిదర్శనాలు.

సామాన్య మానవుని సంఘర్షణ నుండి ఆత్మపరిశీలన, ఆత్మ నివేదనల వరకు రవీంద్రుని కవితలో దర్శనమిస్తాయి. ఈయన కవిత్వంలో ప్రాచ్య, పాశ్చాత్య ఉత్తమ భావ సమ్మేళవంతో, విశ్వమానవ సమ్మేళనంతో, విశ్వమానవ సౌభాత్ర భావాన్ని నొక్కి వక్కాణించిన ఆధునిక కవులలో రవీంద్రుడు అగ్రగణ్యునిగా కీర్తింపబడినాడు.

రవీంద్రుని సాహిత్యంలో గీతికా సాహిత్యంలో, ప్రతి పదంలోను ఆయన హృదయం స్పందిస్తుంది. ఇలాంటి గీతికా సంపుటాలే ఆయన వంగ 'గీతాంజలి', 'నైవేద్యం', 'ఖేయా' అనేవి. వీటిని టాగూరే ఇంగ్లీషులోనికి అనువదించారు. 'గీతాంజలి' పేరుతో ప్రపంచ సాహిత్యంలోనే గొప్ప రచనగా నిలిచింది. టాగుర్‌ను 'విశ్వకవి'ని చేసింది.

గీతాంజలి వెలువడిన తరువాత, అన్నిదేశాల వారు, అన్ని భాషల వారు రవీంద్రుని రచనలు చదవడం మొదలుపెట్టారు. రవీంద్రుని రచనలు అనేక ప్రాంతీయ భాషలలోనికి అనువాదం అయ్యాయి.

దేశంలోని అన్నిప్రాంతాల భాషా రచయితలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రవీంద్రుని రచనలను అనుసరించడం మొదలు పెట్టారు. గీతాంజలి రచనాకాలానికి, తెలుగులో భావ కవిత్వం వర్ధిల్లుతుంది.

ఆంగ్ల సాహిత్యంలోని 'రొమాంటిసిజమ్' నాటి తొలి తరం భారతీయ విద్యావేత్తలను బాగా ఆకర్షించింది. ఈ రొమాంటిసిజమ్‌ను తెలుగులో కాల్పనిక వాదమని పిలిచారు. కానీ ఈ కవిత్వాన్ని 'భావ కవిత్వము' అన్నారు.

భారతీయ భాషలలో మొదట సాహిత్యం వంగదేశంలోనే ప్రారంభమైంది. బెంగాలు నుండి మిగిలిన భారతీయ భాషలకూ విస్తరించింది. రవీంద్రుని భావ చైతన్యంకు, తెలుగు భాషా కవులు ఎక్కువగా ప్రభావితమయ్యారు. సామాజికంగానూ, సాహిత్యపరంగాను వంగ కవిత్వ ప్రభావం తెలుగు కవులపై విస్తరించింది. రవీంద్రుని యొక్క రచనల ప్రభావం తెలుగులో భావ కవిత్వంపై అధికంగా ప్రసరించింది.

భావకవులు భక్తి భావాలతో కూడిన కవితలు రాసారు. పాశ్చాత్య కాల్పనిక కవులలోనూ భక్తి, మార్మికత చోటుచేసుకున్నాయి. భారత వైష్ణవ భక్తి గీతాలలో భగవంతుడు ఆలంబనగా ప్రణయం, విరహంతో కూడిన గీతాలున్నాయి. ఈ గీతాలలో భక్తులు ఆత్మపరమాత్మల మధ్య కలయికను కోరుతూ ఆరాటం వ్యక్తం చేశారు. ఈ భక్తిగీతాల్లోని మార్మికత రవీంద్రునిలో సాక్షాత్కరిస్తుంది.

తెలుగు భావకవులు కూడా మార్మికత చేత ప్రభావితులైనారు. వీరిలో వేంకట పార్వతీశ్వర కవులు, దేవులపల్లి, కరుణశ్రీ, బసవరాజు అప్పారావు గారు మొ॥న వారున్నారు. కీట్సు, షెల్లీ, వర్డ్సు వర్త్ వంటి కవులు మనదేశంలో కృష్ణశాస్త్రిగా అవతరించారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి సాహిత్యం పరిశీలించినట్లయితే కృష్ణశాస్త్రి గారు 'మహతి' ఒక పద్యకావ్యం రచించారు. ఇది బ్రహ్మ సమాజానికి వ్రాసిన కీర్తన సంపుటి. ఇందులో 67 గీతాలు, 12 పద్యాలు ఉన్నాయి. మధురభక్తి భావం ఈ పద్యాలలో స్పష్టంగా కన్పిస్తుంది. దీనిమీద రవీంద్రుని ప్రభావము కన్పిస్తుంది.

తెలుగు భావకవులకు స్త్రీని భోగ వస్తువుగా కాక "ప్రణయినిగా, మాతృమూర్తిగా, ప్రకృతి స్వరూపిణిగా ఉదాత్తంగా తీసుకుపోయే దారేదైనా హృదయానికెన్నడూ తెలియదు" అంటారు. శిథిలాలయములో శివుడు లేడన్న భావనలో టాగూరుతో ఏకీభవిస్తాడు పరిపూర్ణ మానవతావాది కృష్ణశాస్త్రి.

గీతాంజలి 11వ పద్యములో "Leave this chanting and singing" ను, దేవులపల్లి, 'నీ కాషాయంబరాలూ, ఆడంబరాలు కట్టిపెట్టు. జపమాలిక తిప్పడం, నామభజన చేయడం చాలించు. అతని దగ్గరకు పోవాలంటే అదుగో ఆయన అక్కడ ఉన్నాడు. ''రాళ్ళు కొట్టి

దారులు వేసేవాళ్ళతోనూ, కటిక నేలను దున్నే వాళ్ళతోనూ" - గీతాంజలి వాక్యలే ఇవి. "He is there where the teller is tilling the hard groudn and where the pathmaker is breaking stones". గీతాంజలి 46వ కవితలో ...Have you not heard his silent steps" He comes, over comes...... అన్నది.

ఇందుకు రావడమేమిటి? అలాగ వస్తూనే ఉన్నారు, నా ప్రభువులు నాకోసము ఎప్పుడూ వస్తున్నారు. ఆహా ఎప్పట్నుంచో వస్తున్నారు". అన్నవి కూడా రవీంద్రుని గీతాంజలి వాక్యాలే.

గార్డెనర్‌లోని 34వ రచనలో రవీంద్రుడిలా అంటాడు.

Dont go, my love, without asking my leave. I have watched all night, and now my eyes are heavy with sleep.

I fear last I lose you when I am sleeping.

Do not go, my love, without asking my leave, I start up and stretch my hands to touch you.
I ask my self".
Is it a dream"
could I but entangle your feet with my heart and hold them fast to my breast.
Donot go my love, without asking my leave".

ఏనునిద్దుర వోదునో యేమొ, కరుణ సెలవు గైకొనకేగగావలదు. ఇన్నినాళ్ళ యెడలేని యెడబాటు నా నిరీక్షణమ్ము బరువులు బరువులైన మనముగళమయ్యె, దిగలాగు నిద్దుర మరపులకును" మొ॥న పద్యాలలో పై రవీంద్రుని గీతమే అనువదించబడింది.

మహతి గేయం 46లో నీద్వారమే జేరి, నీ పదరజమే కోరి నేటికిట చలించురా! ఈ ద్వారాన్ని చేరడమనేది రవీంద్రుడు తరచు వ్యక్తం చేసే భావం.

భావించడం నేర్పింది రవీంద్రుడే. ఈ ప్రభావం కృష్ణశాస్త్రి గారి 'మహతి'లో ఈ విధంగా కన్పిస్తుంది. రవీంద్రుడు గీతాంజలి ఆరవ కవితలో ఇలా అంటాడు.

"Pluck this little flower and take it delay not I fear last it drop and drop in to the dust".

ఈ భావాన్ని దేవులపల్లి తన 'మహతి' లోని ఇరవై ఆరవ గేయంలో 'నేడే రమ్మ! నేడే రమ్మ వాడిన ఈ సుమము గోయ" అన్న గేయంలో 'కల వాలిపోవునో! పెంధూళి కౌగితేయౌనో" అని, ఈ నిముసము కొసనెగాదెనా మనుగడ అని 'మసృణ శ్రీగళ మాలిక మలసి నిలుచునో లేదో" అని మానవ జీవితం యొక్క అశాశ్వతత్వాన్ని భగవంతుని నివేదించి త్వరగా తన్నాదుకోమంటాడు. "కూర్పవో బాధని భాగ్యము" అంటూ భగవంతుని కోసం పడే తపన భాగ్యంగా అభివర్ణిస్తాడు. ఈగీతం రవీంద్రుని రచనల వలన ప్రేరణ పొంది రచించబడింది.

అలాగే రవీంద్రుని ఏడవ కవితలో 'O master poet' అని రవీంద్రుడంటే దేవులపల్లి తన పద్యావళిలోని ఎనిమిదవ ఖండికలో "ఓయీ! గాయక సార్వభౌమా" అంటాడు.

97వ గీతాంజలి కవితలో " On those days I never cared to know the meaning of songs than sangest to me. Only my voice took up the turnes, and my heart danced in their cadene" అన్న రవీంద్ర భావమే 'పద్యావళి' పదవ ఖండికలో ఈ విధంగా ప్రతిధ్వనిస్తుంది. 'అప్పుడూ హొంచలమ్ముల నతిశయించి, పొరలునమృతరసంపు మాధురులలోన గొట్టుకొని పోవు స్వామీ! నాక్షుద్ర జీవితమ్ముగూడ దారియే లేక తనివిలోక! అంతనే వెర్రినై పోదునయ్య! నిన్ను బోలి పాడబోవుదు, నిన్ను బోలి నాట్యమాడబోవుదును".

గీతాంజలిలోని పదవ రచనలో "Here is the foot stood".... అనే రచనను, కృష్ణశాస్త్రి బూట్ పాలీష్‌లో 'ప్రభూ ఇక్కడ నీచరణ పీఠం ఉంది. ఇక్కడ దరిద్రులు, పతితులు, విడిది చేసేచోట.... ఆ చోటికి మానవ భాగ్యవిధాతా" అనడంలో "భారత భాగ్య విధాత" అన్న రవీంద్రుని సంబోధన కనిపిస్తుంది. జణగణమన అధినాయక జయహే" అన్న రవీంద్రుని భావమే 'జయ జయ జయ శతసహస్ర నరనారీ హృదయనేత్రి" అన్నదే!

ఈ విధంగా రవీంద్రుని భావాలు -అనువాద భావాలు కృష్ణశాస్త్రి గారిపై కనిపిస్తాయి. రవీంద్రుని ఊహా ప్రేయసి ఊర్వశి. కృష్ణశాస్త్రిగారి ఊర్వశి కల్పనకు మూలం రవీంద్రుడే. ఈ ఊర్వశి సౌందర్యానికి ప్రతీక. కాళిదాసు విక్రమోర్వశీయమును రచించాడు. రవీంద్ర, కాళిదాసుల తీర్పులో ఊర్వశి సౌందర్యానికి ఒక దివ్య ప్రణయ వాసన కూడ అబ్బింది.

ఈ విధంగా రవీంద్రుని భావాలు -అనువాదాలు అనేక సందర్భాలలో కన్పిస్తాయి. అంతే కాకుండా రవీంద్రుని కవితా ముద్రా ముద్రితాలైన భావాలు కన్పిస్తాయి. అవి రవీంద్రుడి భావం కాకపోయినా, వాటిని చదవగానే రవీంద్రుడి రచనలు చదివిన వారికి ఇది రవీంద్రుడి ప్రభావం అనే అనిపిస్తుంది.

అందుకేనేమో కె. రామ గోపాలరావు గారు కృష్ణశాస్త్రిని, ఆంధ్రఠాగూర్ అన్నారు. విశ్వనాధ సత్యనారాయణ గారు దేవులపల్లి వారిని తెలుగుల ఠాగూర్ అని అనడం ఎంతైనా సముచితం.

ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ రవీంద్రుని ప్రభావానికి లోనవ్వని భారతీయ భాషా సాహిత్యాలు లేవు అని చెప్పవచ్చు. టాగూర్‌తోనూ, శాంతినికేతనం తోనూ ప్రత్యక్ష సాన్నిహిత్యం కలవారే మన తెలుగు భావ కవులందరూ.